రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## కుక్కల దాడిలో క్రిష్ణ జింక మృతి

**పెద్దేముల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**
కుక్కల దాడిలో క్రిష్ణ జింక మృతిచెందిన సంఘటన పెద్దేముల్ మండలం పరిధిలో గురువారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పెద్దేముల్ మండలంలోని హన్మాపూర్ పరిసరాల ప్రాంతంలో ఒక జింకను కుక్కలు వెంబడించి దాడిచేసి చంపి పీక్కుతిన్నాయి. గమనించిన గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో రేంజ్ ఆఫిసర్ శ్యాంసుందర్‌రావు, ఇందూరు సెక్షన్ ఆఫీసర్ మమత సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతిచెందిన జింక సుమారు 9 నెలల నుంచి ఏడాది వయసు వరకు ఉండవచ్చని దానిని క్రిష్ణ జింకగా గుర్తించి పశువైద్యాదికారి చేత పోస్టుమార్టం చేయిం చారు. మనుషులు వేటాడి మాంసం తీసుకొని కాళ్ళను, తలకాయను వదిలేసారా, లేక కుక్కలే పిక్కుతి న్నాయా అనే విషయాన్ని పశువైద్యాదికారి నిజానంద్ శవపరిక్ష చేయగా జింకను కుక్కలే పిక్కుతి న్నాయని నిర్ధారణ చేశారు. అనంతరం అక్కడే గుంతతీసి కళేబరాన్ని పాతిపెట్టినట్లు పారెస్టు అధికారులు చెప్పారు.

## పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్లు



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల, అనంతగిరిపల్లిలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాలను కలెక్టర్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, సిసి కెమెరాలు, తాగునీటి వసతి సౌకర్యాలు ఉన్నాయా లేదా అని ప్లయింగ్ స్క్వాడ్ ,పోలీసులు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్‌తో లోనికి ఎవరిని కూడా అనుమతించవద్దని ఎలాంటిలోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌లకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరుకాని విద్యార్థులు వివరాలు తెలుసుకొని వారికి సంబంధించిన ప్రశ్నపత్రాల ఆకౌంటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసీల్దార్ వహీదా కాతూన్, ఎంఈఓ బాబుసింగ్, తదితరులు పాల్గొన్నారు.

### బుద్వేల్‌లోని పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ హరిష్

**చేవెళ్ల, ఏపిల్ 6, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిచాలని, ఏలాంటి పోరపాట్లుకు తావులేకుండా నిబందనల ప్రకారం పరీక్షల విధులను సక్రమంగా నిర్వహిచాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్ సూచించారు. గురవారం రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ ప్రభుత్వ పాఠశాలలోని పరీక్ష సేంటర్‌ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్ తనీఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని గదులను క్షణ్ణంగా పరిశీంచారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్ మాట్లాడుతూ సీసీ కెమోరాల నిఘాలోపరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రానికి ఎవరు కూడా సెల్‌ఫోన్‌ను తీసుకురాకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌కు సూచించారు. ఏలాంటి పోరపాట్లుకు తావులేకుండా నిబందనలు కచ్చితంగా పాటించాలన్నారు. విద్యార్థులకు అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగ్ తహసీల్దార్ చంద్రశేఖర్ పాల్గోన్నారు.



బుద్వేల్ ప్రభుత్వ పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరిష్ తనీఖీ

# విద్యుత్ అధికారులకు...ఇంత నిర్లక్ష్యమా

- నడిరోడ్డుపైనే విద్యుత్ స్థంభాలు
- ఇండ్లపైనుండే హైటెన్షన్ విద్యుత్ తీగలు
- నివాస గృహాల మధ్యే ట్రాన్స్‌ఫార్మర్
- పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు



రోడు మధ్యలో స్తంభం



నివాసల మధ్య ట్రాన్స్‌ఫార్మర్

**మాడ్గుల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**
విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజా ప్రతినిధులు సంబంధితశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. మండలంలోని ఆర్కపల్లి గ్రామ పంచాయతి పరిధిలో గల ఆశిరెడ్డిపల్లిలో విద్యుత్ సమస్యలు స్థానికులను వేదిస్తున్నాయి. ప్రభుత్వం పల్లెప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించడంతో తమ గ్రామంలోని విద్యుత్ సమస్యలు తీరుతాయని ఆశించినప్పటికి అధికారుల పట్టింపులేని వైఖరితో వారి ఆశలు నెరవేరకుండానే యేండ్ల కాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఆశిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో ఇండ్ల పైకప్పుకు ఆనుకుని 11 కెవి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండడంతో గతంలో ఈదురుగాలులకు రెండు వైర్లు ఒకదానికొకటి తగిలి నిప్పురవ్వలు వెలువడి తోలు జంగయ్య అనే వ్యక్తి పూరిగుడిసె దగ్ధమైంది. అదే విధంగా గ్రామం మధ్యలో నివాసగృహాల మధ్య ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో తరుచు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరిగినప్పుడల్లా భయంకరమైన శబ్దాలు, నిప్పురవ్వలు వెలువడుతుండడంతో స్థానికులు భయం గుప్పిట్లో జీవిస్తున్నారు. అంతేగాకుండా కాలనీలో సిసి రోడ్లు నిర్మించగా ఈ రోడ్ల మధ్యలోనే విద్యుత్ స్థంభాలు ఉండడంతో ద్విచక్ర వాహనాలు మినహా ట్రాక్టర్, ఆటోలు సైతం వెళ్ళలేని దుస్థితి నెలకొందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇండ్లపై నుండి చేతికందే ఎత్తులో ఉన్న 11 కె.వి విద్యుత్ తీగలతో తమ ప్రాణాలకు ప్రమాదం పొంచివుందని పలుమార్లు గ్రామస్థులు స్థానిక వార్డుసభ్యులు, సర్పంచ్‌లతో కలిసి విద్యుత్‌శాఖ అధికారులకు విన్నవిస్తున్నా నేటికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు పేర్కొంటున్నారు. అన్నెబోయిన్‌పల్లిలో విద్యుత్ వైర్లు ఇండ్లపై పడుతున్నాయన్ని స్థానికులు వాపోతున్నారు. పలుమార్లు విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకేలిన పట్టిచుకోలేదని సర్పంచ్ పోల్లే కళయాదయ్య అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సమస్యలు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు

**అధికారులు పట్టిచుకోవడంలేదు**
**: సర్పంచ్ ఏర్పుల జంగయ్య (ఆర్కపల్లి)**
మండలంలోని ఆర్కపల్లిలో విద్యుత్ సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదు. నివాసల మధ్య విద్యుత్ ట్రాన్స్‌పార్మర్‌లో పలుమారు ప్రమాదాలు జరిగాయి. పల్లెప్రగతిలో విద్యుత్ అధికారులు సమస్యలు లేకుండా చేస్తాం అన్నారు. తూతూ మంత్రంగా ముగించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితంలేకుండా పోయింది.

## బిఆర్ఎస్ అవినీతి పాలనకు చమరగీతం పలకాలి

**-చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపు**

**చేవెళ్ల, ఏపిల్ 6, ప్రభాతవార్త**



చేవెళ్ల మండల కేంద్రంలో బిజెపి జెండాను అవిష్కరిస్తున్న చేవెళ్ల మాజీ ఎంపి కోండా విశ్వేశ్వర్‌రెడ్డి

రాష్ట్రంలో బిఆర్ఎస్ అవినితిపాలన సాగుతుందని, అవినితి పాలనకు చమరగీతం పాడేందుకు ప్రతి ఒక్కరు పోరాటు చేసేందుకు ముందుకు రావాలని చేవెళ్ల మాజీ ఎంపి కోండా విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. భారతీయ జనతా పార్టీ 43వ అవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి అద్వర్యంలో పార్టీ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపి కోండ విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంప దేశాలు మొత్తం మోడి పాలనను ప్రసంశిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. 1984 సార్వత్రిక ఎన్నికల్లో కేవలం 2 సీట్లు నుండి 2019 ఎన్నికల వరకు 303 సీట్లు గెలుచుకుని బిజెపి దేశంలో ఎదురులేని శక్తిగా ఎదిగిందన్నారు. సమర్దవంతమైన పాలనను అందిస్తు దేశంను అభివృద్ధివెపు తీసుకువెళుతున్న ఘనత సిఎం నరేంద్రమోడీదేనన్నారు. జాతీయవాదాన్ని నరనరాన నింపుకుని దేశం కోసం పార్టీ కోసం ప్రాణలర్పించిన కార్యకర్తలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కంజర్ల ప్రకాష్, చేవెళ్ల ఆసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రెడ్డి, చీర శ్రీనివాస్, అంజనేయులు గౌడ్, వర్రీ తులసీ రామ్ విజయ కుమార్, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి, దళితమోర్చా అద్యక్షుడు అశోక్, మహేందర్‌రెడ్డి, క్రిష్ణాగౌడ్, వెంకట్‌రాంరెడ్డి, రాజేష్‌రెడ్డి, శర్వలింగం, పత్తి సత్యనారాయణ, టౌన్ అద్యక్షుడు బండారి శేఖర్‌రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్‌రెడ్డి, గుడిపల్లి నితీష్‌రెడ్డి, కందవాడ బిజెపి అద్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, బర్ల క్రిష్ణాయాదవ్, విజయ్‌గౌడ్, పాలమాకుల రవీందర్, మాల్గారి శ్రీనివాస్‌రెడ్డి, కుమార్‌గౌడ్, కర్ణాకర్, శివారెడ్డి, నర్సింలు, మధుకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జైసింహారెడ్డి, ప్రశాంత్‌చారి, అభిషేక్‌రెడ్డి, ప్రకాష్, బాల్‌రాజ్ తదితరులు పాల్గోన్నారు.

## కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులు పంపిణీ

**-మంత్రి సిహెచ్ మల్లారెడ్డి**

**శామీర్‌పేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**
మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 47మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను, అదే విధంగ జిఓ 58కింద మంజూరు ఇళ్ల పట్టాలను ఇద్దరికి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి అందజేశారు. గురువారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను, ఇళ్లపట్టాలను మంత్రి మల్లారెడ్డి విచ్చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డ ఉన్న కుటుంబాలను వివాహం కోసం ఆదుకోవటానికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద ఒక్కొక్కరికి లక్షా116రూపాయలు ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందన్నారు. పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. పేద కుటుంబాలపై భారం పడకుండ ఉండటానికి చేయూత నందించటానికి ఆర్థికంగ వివాహాలకు ఆదుకుంటుందని ఆయన తెలిపారు. అదే విధంగ ప్రభుత్వ భూమిలో పేదలు ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇళ్లపట్టాలను జిఓ 58కింద పంపిణీ చేయటం జరుగుతుందని, ఇద్దరు లబ్దిదారులకు అందజేసినట్లు, 47మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను అందజేసినట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, స్థానిక గ్రామ సర్పంచు జామ్ రవి, ఎంపిటిసి పి.నాగరాజు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, తహసీల్దార్ వాణిరెడ్డి, జడ్పీవైస్‌చైర్మన్ బి.వెంకటేశ, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్ గౌడ్, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సిహెచ్ విష్ణువర్దన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యుడు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మూడుచింతలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లబ్దిదారులకు కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి, ఎంపిపి వి.హారికమురళీగౌడ్,సర్పంచు జామ్ రవి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,తహసీల్దార్ వాణిరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు

# ఫార్మా భూనిర్వాసితులకు ఇంటిపట్టా సర్టిఫికెట్‌లు పంపిణీ

**కందుకూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**
ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమే ధ్యేయంగా పనిచేస్తుందని ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం కందుకూరు మండలం బేగంపేట గ్రామంలో బేగంపేట-మాదాపురం గ్రామాల మద్య రూ 2.30 కోట్ల వ్యయంతో నిర్మించే బిటి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్తాపన, శాయిరెడ్డి గూడ గ్రామంలో హైద్రాబాద్ గ్రీన్ ఫార్మా ఏర్పాటుకు భూములు కోల్పోయిన వారికి నివేషన స్థలాల పట్టాల పంపిణి కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమాలలో జిల్లా పరిషత్ చేర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డితో కలసి పాల్గొని మాట్లాడారు. త్వరలో ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాన కార్యక్రమం జరుగనుందన్నారు. ఫార్మాసిటిలో భూములు కోల్పొయిన వారికి ఇంటి స్థలాల పట్టా సర్టిఫికెట్‌లు ఇవ్వడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ముగిస్తే పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ విలువైన ఇంటి స్తలలను ముందు తరాలకు అందించేవిగా ఉండాలన్నారు. రాబోయే రోజులలో ఈప్రాంతం చాలా అబివృద్ధి చెందుతుందని ఇంటి స్తలాలను గాని వ్యవసాయ పొలాలను గాని విక్రయించ వద్దని మంత్రి సూచించారు. పరిశ్రమలు ఏర్పడితే ఫార్మాసిటికై భూములు ఇచ్చినవారి కుంటుంబంలోని యువతకు ఉపాది అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. హెచ్ఎండిఏ వారి నిబందనల ప్రకారం 600 వందల ఎకరాలలో మీర్ఖాన్‌పేట రెవెన్యూ పరిదిలో ఈ నివేషన స్తలాలను అందించడం జరుగుతుందన్నారు. పిఓటిలకు సహితం ఇంటి స్తలాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. లబ్దిదారుల కందరికి పట్టా సర్టిఫికెట్‌లు ఇచ్చిన తరువాత డ్రా పద్దతిలో ప్లాట్ల కేటాయింపులు ఉంటాయని ఫార్మా సిటిలో ఒక ఎకరం పోయిన వారికి మొదట, తరువాత, రెండు ఎకరాల వారికి, తరువాత మూడు ఎకరాల వారికి డ్రా ప్రకారం స్తలాలను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు రానున్నాయ ని, మెడికల్‌కాలేజి ఏర్పాటుచేయడం జరుగుతుందని ఈ ప్రాంతంలోనే పెద్ద మొత్తంలో ఉద్యోగుల కాలనీలు రానున్నాయని సూచించారు. ఈ కార్యరకమంలో బాగంగా శాయిరెడ్డిగూడ, బేగరికంచ, సార్లరావులపల్లి, పంజగూడ గ్రామాల కు చెందిన 250 మంది లబ్దిదారులకు పట్టాసర్టిఫికెట్‌లు అందించారు ఈ సందర్బంగా జెడ్‌పి చేర్పర్సన్ డా అనితారెడ్డి మాట్లాడుతూ... అభివృద్ధి జరగాలంటే ఎవరో ఒకరు త్యాగం చేయవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎంపిపి మందజ్యోతిపాండు, వైస్ఎంపిపి జి శమంతప్రభాకర్‌రెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, మండల కొఅప్షన్ సభ్యులు సులేమాన్, అర్డీఓ సూరజ్‌కుమార్, తహసీల్దార్ బి మహేందర్‌రెడ్డి, స్తాని సర్పంచ్‌లు గొవర్దన్, మహేష్, ఎంపిటిసి ఇందిరాదేవేదంర్, రాజశేఖర్‌రెడ్డి, కాకిరాములు, సర్పంచ్‌లు రాంచంద్రారెడ్డి, సాయిలు, సరళమ్మపాండు, చిత్రసాయిలు, మన్నె జయేందర్, చంద్రమోహన్‌రెడ్డి, రాజు, విష్ణువర్దన్‌రెడ్డి, మేఘనాద్‌రెడ్డి, అమరేదర్‌రెడ్డి, గొవర్దన్, దేవ్లా, యాదయ్య, రాములు, ధశరథ, టిఎస్ఐఐసి అధికారి రవికుమార్ పాల్గోన్నారు.



ప్రజలకు పట్టాలు అందజేస్తున్న మంత్రి సబితారెడ్డి

### మంత్రి సబితారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన వివిద పార్టీల నాయకులు

కందుకూరు మండలం బేగంపేట గ్రామంలో వివిద పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు మంత్రిసబితా ఇంద్రారెడ్డి సమక్షలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామ ఉపసర్పంచ్ బండ రవీందర్, వార్డు సభ్యులు రమావత్ శోబా వెంకటేష్‌నాయక్, మాదారం మల్లమ్మ, నర్సింహ్మా, భాస్కర్, చిట్టి మల్లేష్, భరత్ లతోపాటు పలువురు నాయకులు అయా పార్టీల కార్యకర్తలు సర్పంచ్ గోవర్దన్ ఆధ్వర్యంలో రాగా వారికి మంత్రి సబితారెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. ఈసందర్బంగా వారికి స్వాగతం చెపుతు ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు అకర్షితులైన వివిద పార్టీల నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పార్టీ అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలలోకితీసుకు వెల్లి పార్టీని బలోపేతం చేయాలని ప్రజల నమ్మకాన్ని చూరకొనాలన్నారు. ఈకార్యక్రమంలో జెడ్‌పి చేర్పర్స న్ అనితారెడ్డి, జెడ్పిటిసి జంగారెడ్డి బిఆర్ఎస్ మండల అద్యక్షులు జయేందర్ సురేందర్‌రెడ్డి, సాయిలు, పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి

- శోభాయమానంగా స్వామివారి పల్లకిసేవా
- శోభయాత్రలో పాల్గోన్న ఎమ్మెల్యే



శోభయాత్రలో పాల్గోన్న పట్టణ ప్రముఖులు, నేతలు

**తాండూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** తాండూరులో హనుమాన్ జయంతి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని తాండూరు పట్టణంలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో జయంతి వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే తాండూరు సమీపంలోని రసూల్‌పూర్ హనుమాన్ దేవాలయంలో భక్తుల రద్దీ కనిపించింది. అక్కడ కొలువు దీరిన ఆంజనేయస్వామిని ఆలయ అర్చకులు ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం సుప్రభాతసేవతో జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు. పట్టణంలోని కన్యపాఠశాల సమీపంలోని హనుమాన్ దేవాలయంలో కూడ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి ఆలయంలో జరిపిన ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సీతారాంపేట్ హనుమాన్ దేవాలయం, పాత తాండూరులోని హనుమాన్ దేవాలయం, మల్‌రెడ్డిపల్లిలోని హనుమాన్ దేవాలయాల్లో కూడ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మరోవైపు హనుమాన్ జయంతిని పురస్కరించుకుని రైల్వేస్టేషన్ సమీపంలోని స్టేషన్ హనుమాన్ దేవాలయ కమిటి, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ సభ్యుల ఆద్వర్యంలో పట్టణంలో స్వామివారి పల్లకిసేవతో పాటు భారీ శోభయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో స్థానిక ఎమ్మెల్యే ఫైలట్ రోహిత్‌రెడ్డితో పాటు వివిద రాజకీయ పార్టీల నేతలు, పట్టణ ప్రముఖులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు రమేష్ మహారాజ్, పెద్దేముల్ జెడ్పిటిసి ధారాసింగ్, హిందు ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రదపటేల్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరళీకృష్ణగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులరాలు సాహు శ్రీలత, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అంతారం లలిత, నాయకులు బంటారం భద్రేశ్వర్, రజని, సాయిపుత్ర హోమ్స్ అధినేత శంకర్‌యాదవ్, బిసి సంఘం తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శోభయాత్రను ప్రారంభించారు. శోభయాత్రకు మహిళలు, భక్తులు పలు చోట్ల పూలతో ఘనంగా స్వాగతం పలికారు. స్టేషన్ హనుమాన్ దేవాలయం నుంచి ప్రారంభమైన శోభ యాత్ర పట్టణంలోని పుర వీధుల గుండా కన్నులపండుగగా... శోభాయమానంగా కొనసాగింది. యాత్ర పొడువునా యువకులు ఉత్సాహంతో జైశ్రీరాం... జై హనుమాన్ నినాదాలతో హోరెత్తించారు. సాయంత్రం 5గంటల నుంచి ప్రారంభమైన శోభయాత్ర రాత్రి వరకు కొనసాగింది. పట్టణంలోని మార్వాడిబజార్, భద్రేశ్వర చౌక్, గాంధీచౌక్, పాతకూరగాయల మార్కెట్, వినాయక్‌చౌక్, శాంత్ మహల్ చౌరస్తా మీదుగా శోభయాత్ర కొనసాగింది. వివిద స్వచ్ఛంద సంస్థలు, సంఘాల ఆద్వర్యంలో భక్తులకు దాహర్తిని తీర్చేందుకు పలు చోట్ల త్రాగునీటి ఏర్పాట్లను చేశారు. మరోవైపు హనుమాన్ జయంతి వేడుకలను పురష్కరించుకుని పట్టణంలో ఎక్కడ కూడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు తాండూరు డిఎస్పి శేఖర్‌గౌడ్ నేతృత్వంలో తాండూరు పట్టణ రూరల్ సిఐలు రాజేందర్‌రెడ్డి, రాంబాబు, వివిద మండలాల పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిద పార్టీల నేతలు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ప్రతినిధులతో పాటు పెద్ద ఎత్తున యువకులు, పట్టణ భక్తులు తదితరులు పాల్గోన్నారు.

## పార్టీలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు

**-రూ.40కోట్లతో మిషన్ భగీరథ పనులు పూర్తి**
**-త్వరలో కోయడలో నూతన ఫ్రూట్ మూర్కెట్ ప్రారంభం**
**-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**
పార్టీలో కష్టపడి పనిచేసినవారికే గుర్తింపు లభిస్తుందని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని శాస్త్ర గార్డెన్స్‌లో గురువారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ ముఖ్యకార్యకార్తల ఆత్మీయ సమ్మేళనం మున్సిపాలిటీ అధ్యక్షులు అల్వాల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని హెచ్చరించారు. పదోతరగతి పేపర్ లీకేజి వ్యవహారంలో ప్రధాన సూత్రదారి బండి సంజయ్‌కు నాయకులందరు వత్తాసు పలకడం సిగ్గుచేటు, తక్షణమే ఎంపి పదవినుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బిజెపి నాయకులు పార్టీని అప్రతిష్ఠపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని, వాటిని పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికోట్టడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో ఇప్పటికే రూ.40కోట్లతో మిషన్ భగీరత పనులను పూర్తి చేసి ఇంటింటికి మంచినీరందిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో అభివృద్దిలో భాగంగా రోడ్లు నిర్మాణం చేసామని మిగితా రోడ్లన్ని త్వరలో పూర్తి చేస్తామన్నారు. కౌనిలర్లుందరు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మున్సిపాలిటీలో నూతన కాలనీలు ఏర్పాటు అయ్యాయని వాటిలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. రూ.12కోట్లతో పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి ప్రతిపాధనలు సిద్ధం చేసామన్నారు. నియోజకవర్గంలోని రంగాపూర్ అబ్జర్వెటరి సమీపంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడాని ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపించామని ఆయన అన్నారు. ఆదేవిదంగా కోయడలో త్వరలో ఫ్రూట్ మార్కెట్ ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, క్యామ మల్లేష్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సత్తు వెంకటరమనారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ చంద్రయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి, రెతు బంధు మండల అధ్యక్షుడు మెద్దు అంజిరెడ్డి, మున్సిపాలిటీ ప్రదాన కార్యదర్శి మదుపు వేణుకోపాల్ తదితరులు పాల్గొన్నారు.




మున్సిపాలిటీ బిఆర్ఎస్ ముఖ్యకార్యకార్తల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో సేవ చేసిన వారికి సన్మానం

**కీసర,ఏప్రిల్6,ప్రభాతవార్త:** కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2023 జరిగిన బ్రహ్మోత్సవాల్లో ఈసిఐఎల్‌కు చెందిన సోలీస్ ఐ కేర్ ఆసుపత్రి సంస్థ యాజమాన్యం చేపట్టినటువంటి సేవా కార్యక్రమాలను గుర్తించి కీసరగుట్ట ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ గురువారం ఆసుపత్రికి వెళ్లి అభినందించి,వేద పండితులతో ఆశీర్వచనం అందజేశారు.అనంతరం జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో వేద పండితులు రవి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### - చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 6. ప్రభాతవార్త :** పేదలకు అందత్వం రాకుండ కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి 11వ వార్డు పరిధిలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ పానుగంటి సుహాసినితో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంద్రియాలతో అతి ముఖ్యమైన కండ్లను కాపాడుకోవాలని ప్రతి ఒక్కరికి కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ వార్డు సభ్యుడు రవీందర్, మంగాదేవి, వైద్యులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 6. ప్రభాతవార్త :** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదల పాలిట వరంగా మారిందని గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని 9 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 3,98,500ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికి సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నారని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలు నాణ్యమైన చికిత్స చేయించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందజేసిన సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనల్ రాములు, మాజి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు సంజీవగౌడ్, నాయకులు జనార్ధన్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్థిపన్ను చెల్లించి రాయితీ పొందండి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ప్రజలు తమ ఆస్థిపన్ను మొత్తం చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందవచ్చని ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్థిపన్ను మొత్తం చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందడానికి అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు తమ ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని ఈనెల 30వ తేదీలోగా మొత్తం ఆస్థి పన్ను చెల్లించేవారికి ఈరాయితీ వర్తిందని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన కమీషనర్ సూచించారు.

## కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం : జడ్పీటిసి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటిసి దశరథ్ నాయకులు

**కడ్తాల్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం అందత్వ నిర్మూలన కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంతో జీవితాలకు కొత్త వెలుగు లభిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జడ్పీటిసి దశరథ్ నాయక్, సింగిల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా,వైస్ ఎంపిపి బావండ్ల ఆనంద్‌కుమార్ అన్నారు. కడ్తాల్ మండలంలోని కోండ్రిగాని బోడుతండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిడిఓ రామకృష్ణ, స్థానిక సర్పంచ్ సేవ్యానాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని లక్షలాది మందికి తెలంగాణ ప్రభుత్వ కంటి వెలుగు ద్వారా అత్యాధునిక పరికరాలను వినియోగించి నేత్ర పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. కంటి వెలుగు శిబిరం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని జడ్పీటిసి దశరథ్ నాయక్ సూచించారు. కార్యక్రమంలో డా. కిరణ్, సంపూర్ణ, ఉపసర్పంచ్ శ్రీను, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

### 8న ఇంటర్ విద్యార్థులకు జాబ్ మేళా : అధికారి ఎం.కిషన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ఇంటర్ విద్యార్థులకు హెచ్‌సిఎల్ టెక్‌బీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి హైటెక్‌సిటీ హెచ్‌సిఎల్ ఆఫీస్ నందు జాబ్ (డ్రైవ్) మేళా కార్యక్రమం జరుగుతుందని మేడ్చల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.కిషన్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వారు నిర్వహిస్తున్న టెక్ బీ ప్రోగ్రామ్ కోసం హైటెక్ సిటీ హెచ్‌సిఎల్ ఆఫీస్ నందు ఈ నెల 8వ తేదీన జాబ్ డ్రైవ్‌ను నిర్వహించటం జరుగుతుందన్నారు. దీని కోసం 2022-23లో ఎంపిసి,ఎంఇసితో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు 60శాతం ఓవరాల్‌గాను, 60శాతం మ్యాథ్‌మెటిక్స్‌లో పొందిన వారు అర్హులైన అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని సెలక్షన్ ప్రాసెస్‌లో పాల్గొనాలని ఆయన సూచించారు. హెచ్‌సిఎల్ ప్రోగ్రామ్ ధరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థి ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్సును 2022-23లో పూర్తి చేసి ఉండాలన్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల పూర్తి వివరాలకు హెచ్‌సిఎల్ ఏరియా ప్రతినిధి జి.సాయిరాఘవేంద్రను ఈ కింది నెంబర్లలో 9063564875, 7674007616, 9014600354ను సంప్రదించాలని ఆయన సూచించారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



పోచారం మున్సిపల్ యంనంపేట్‌లో శ్రీ హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.



శివారెడ్డిగూడ దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

### పోచారం మున్సిపల్‌లో

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మన పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నా రు. పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట్‌లో గురు వారం శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించతల పెట్టిన విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా పాల్గొని జెం డా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అంతకు ముందు శ్రీ భూ నీళ సమేత రంగనాయక స్వామి, శ్రీ వేంకటేశ్వర స్వామి ఆల యంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. అనం తరం శ్రీ హనుమాన్ విజయోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎ. సురేశ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్, నాయకులు నర్రీ కాశయ్య, పోలగోని రాజేశ్, బొక్కా బుచ్చిరెడ్డి, సగ్గు రవి, చంద్రారెడ్డి, ఆర్. పద్మారావు, నల్లవెల్లి మురళి, రాఘవేందర్, అంజయ్య, గండీపల్లి శేఖర్ పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మండలంలో

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 6 , ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. గ్రామాల్లో ఉదయం నుంచే భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీఅంజనేయస్వామికి ఆకుపూజ, చంధన అలంకరణ, అభిషేకాలు చేశారు. ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయస్వామి ఆలయంలో అంజనేయస్వామికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్దసపంఖ్యలో వచ్చి పూజలు చేశారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్ గీతామందిర్‌లో, ఘణాపూర్ శ్రీసీతారామాంజనేయస్వామి,ఎదులాబాద్ ఊరహనుమాన్,ఎన్ఎఫ్‌సినగర్ కళ్యాణ కోదండరామస్వామి, విశ్వేశ్వరగిరిక్షేత్రం, కొండాపూర్, చౌదరిగూడ సీతారామాంజనేయస్వామి, వెంకటాపూర్, మర్రి పల్లిగూడ, చందుపట్లగూడ, బొక్కోనిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్ తదితర చోట్ల హనుమజ్జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

### భారీ బైక్ ర్యాలీ..పాల్గొన్న నాయకులు

ఘట్‌కేసర్‌లో గురువారం వీరహనుమాన్ విజయయాత్ర ఘనంగా జరిగింది. ఘట్‌కేసర్ మున్సిపల్ శ్రీదండ్లప్రసన్న వీరా ఒజనేయ-మల్లికార్జునస్వామి దేవస్థానం నుంచి ప్రారంభమైన బైక్‌ర్యాలీ పలు గ్రామాల మీదుగా నారపల్లి వరకు కొనసాగింది. యాత్రలో పలువురు ప్రజాప్రతినిధులు, బిజెపి, ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, భజరంగ్‌దళ్, హిందూవాహిని, ఏబీవీపీ, పలు ఆలయ కమిటీల సభ్యులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. శివారెడ్డిగూడ అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి హనుమాన్ విగ్రహానికి పూలదండలు వేసిన అనంతరం దేవాలయ ఆవరణలో ఆర్ఎస్ఎస్ ఘట్‌కేసర్ నగర కార్యవాహ్ తుకారాం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. బిజెపి ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో వీరహనుమాన్ విజయయాత్రను విజయవంతంగా నిర్వహించారు. కార్యకర్తలు కాషాయం జెండాలు ప్రదర్శిస్తూ హనుమాన్ పాటతో జైహనుమాన్, శ్రీరాం అంటూ పెద్దపెట్టున నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేదిక వద్ద యాత్రకు హనుమాన్ బృందం పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎబీవీపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు అంకం శ్యాంకిరణ్ హనుమాన్‌చాలీసాను పఠించారు. శివారెడ్డిగూడ నుంచి జాతీయరహదారి మీదుగా ప్రారంభైన ర్యాలీ ఘట్‌కేసర్ పట్టణంలో బస్‌టెర్మినల్, ధర్మశాల, డిల్లీ పబ్లిక్‌స్కూల్, అంబేద్కర్‌నగర్, ఎదులాబాద్‌రోడ్డు మీదుగా బైపాస్ రహదారి చౌరస్తా, ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు జోడిమెట్ల, చౌదరిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్ ద్వారా కొనసాగింది. యాత్ర సందర్భంగా ఘట్‌కేసర్ సీఐ వి.అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య రాకుండా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పెద్ది మోహన్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, విశ్వహిందూపరిషత్ నేత మహేందర్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కంభం లక్ష్మారెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, ఆలయ చైర్మన్ కొంతం రాంరెడ్డి, నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, శ్రీరాములు, శ్రీనివాస్‌రెడ్డి, రామతీర్థ, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, రఘు, ప్రభంజన్‌గౌడ్, రమేశ్, చందుయాదవ్, దామోదర్‌రెడ్డి, వీరేశం, నరేశ్, పవన్, సుమిత్, శివ, శోభన్‌బాబు, ప్రవీణ్, ఉదయ్,మధు, దీక్షిత్, మధుసూధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, క్రిష్ణారెడ్డి, సుధాకర్, హరినాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





ఘట్‌కేసర్‌లో హనుమాన్ బైక్‌యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం



నాగారం 12వ వార్డులోని వెంకటేశ్వరనగర్ ఓల్డ్ మార్కెట్ వద్ద హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కౌన్సిలర్ మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి

### నాగారంలో

**కీసర,ఏప్రిల్6,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులోని వెంకటేశ్వరనగర్ ఓల్డ్ మార్కెట్ వద్ద కౌన్సిలర్ మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఘనంగా శోభా యాత్రను ఆమే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కొమిరెల్లి సుధాకర్‌రెడ్డి,నాయకులు మహేష్,నరేందర్, అశోక్ రెడ్డి,యాదిరెడ్డి,నిమ్మల,శ్రీనివాస్,,శ్రీకాంత్ యాదవ్, బాల్‌రాజు,అర్జున్,సతీష్‌రెడ్డి,సత్తి తదితరులు పాల్గొన్నారు.

## కేశవరం శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పాలకవర్గం కమిటీ ప్రమాణస్వీకారం

### -పాల్గొన్న రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి

**శామీర్‌పేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** కేశవరం శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దేవాదాయ,ధర్మాదాయశాఖ దేవస్థానం ఆలయ చైర్మన్‌గా బొమ్మలపల్లి మైసయ్యయాదవ్ రెండవ సారి ప్రమాణస్వీకారం చేశారు. అదే విధంగ కమిటీ సభ్యులు రెండవసారి ప్రమాణస్వీకారం చేశారు. గురువారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామ సమీపంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ చైర్మన్‌గా బొమ్మలపల్లి మైసయ్యయాదవ్, కమిటీ సభ్యులుగా కోవూరి అశోక్, ఉడుతల కృష్ణాగౌడ్, మూడ్ సావిత్రి, బాకారాం నాగరాజు, గువ్వల రమేశ్, పూజారి నందగిరి ఉపేందర్‌రావు (ఎక్స్ అఫిషియోసభ్యులుగా) ప్రమాణస్వీకారం చేశారు. దేవాదాయశాఖ జిల్లా ఇన్స్‌పెక్టర్ సిహెచ్ ప్రణీత్‌కుమార్ వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. దీనికి ముందుగా రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆలయ కమిటీలో ఉన్న వారికే మరో సారి అవకాశం కల్పించి మళ్లీ వారిచేత ప్రమాణస్వీకారం చేయించారు. దేవాలయ అభివృద్ధికి ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు కృషి చేయాలని, అదే విధంగ ప్రమాణస్వీకారం చేసిన వారిని మంత్రి మల్లారెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశవరం గ్రామ సర్పంచు యు.జ్యోతిబాల్‌రాంగౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.హరిమోహన్‌రెడ్డి, వి.మురళీగౌడ్, జి.మల్లేశ్‌గౌడ్, యు.బాల్‌రాంగౌడ్, భూమేశ్‌గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, చిత్తారియాదవ్, ఇంద్రసేనరెడ్డి, ఎం.స్వామి, మేనేజర్ శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు, పలువురు ఉపసర్పంచు, వార్డుసభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.



కేశవరం శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో చైర్మన్‌తో పాటు పాలకవర్గం సభ్యుల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, ఎంపిపి వి.హారికమురళీగౌడ్, గ్రామ సర్పంచు యు.జ్యోతిబాల్‌రాంగౌడ్, డిసిఎంఎస్‌వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,పాల్గొన్న ఆలయ చైర్మన్ బి.మైసయ్యయాదవ్ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు

### ..ఉద్దేమర్రిలోని శ్రీహనుమాన్ దేవాలయంలో పూజలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

ఉద్దేమర్రి గ్రామంలోని శ్రీహనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దేమర్రి గ్రామ హనుమాన్ దేవాలయంలో జయంతి సందర్భంగ ప్రత్యేక పూజలు, యజ్ఞహోమం కార్యక్రమాలు జరిగాయి. దీనిలో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎన్.సుగుణవిష్ణుగౌడ్ దంపతులు, పలువురు దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వి.హారికమురళీగౌడ్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, జడ్పీవైస్‌చైర్మన్ బి.వెంకటేశ,గ్రామ సర్పంచు వై.అనురాధరవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం : మంత్రి మల్లారెడ్డి



58,59 జిఓ కింద లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర,ఏప్రిల్6,ప్రభాతవార్త:** తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శమని,అన్ని వర్గాల వారికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీకి సంబందించి చీర్యాల జయమోహన్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 58,59 జిఓ కింద 60 గజాల ఇండ్ల పట్టాలను 180 మందికి అందించి,33 షాదీ ముబారక్,కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఆందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మట్లాడుతూ తెలంగాణ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో లేవని,ప్రత్యక్షంగా ప్రజలకు లబ్ధి చేకూరేలా పథకాలు రూపొందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,కమీషనర్ స్వామి,డిప్యూటి తహశీల్దార్ రెహమాన్,ఇన్స్‌పెక్టర్ కిషోర్,కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్,కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్,మంగళపురి వెంకటేష్,కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్,వరగంటి వెంకటేష్,సంపనబోలు స్వప్న హరిగౌడ్,గోగుల సరిత, పాండాల అనురాధ యాదగిరిగౌడ్,వసుపతి రమేష్‌గౌడ్,రామారం శ్రీహరిగౌడ్,కోఆప్షన్ సభ్యులు షేక్ షాదుల్లా,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ధర్మం కోసం పనిచేసే పార్టీ బిజెపి



అవుశాపూర్‌లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** బీజేపీ కార్యకర్తలు దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తారని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్, కొర్రెముల, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బీజేపీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అవుశాపూర్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ నాడు రెండు ఎంపీ సీట్లు ఉన్న పార్టీ నేడు 300 సీట్లతో దేశంలో అధికారం చేపట్టిందని అన్నారు. దేశం కొరకు నమ సమాజ నిర్మాణం కొరకు బీజేపీ కృషి చేస్తుందని అన్నారు. దేశ సమైక్యత, అభివృద్ధే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని అన్నారు. దేశం మీద భక్తి ప్రేమ ఉన్న వారంతా బీజేపీ వైపు మొగ్గుచూపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, వార్డు సభ్యులు కే. మల్లేశ్, మాజీ ఎంపీటీసీ ఏనుగు లక్ష్మారెడ్డి, బీజేవైం మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు భాను, సాయిలు తదితరులు పాల్గొన్నారు. కొర్రెములలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పార్టీ పతాకాన్ని ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభంజన్ గౌడ్, నాయకులు నగేశ్, సత్యనారాయణ, శ్రీకాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో :** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్ ఆధ్వర్యంలో పలు వార్డులో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు సురేశ్ నాయక్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కొరకు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కునాయక్, నాయకులు కనకచారి, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, మల్లేశ్, చంద్రిక రెడ్డి, దేవేందర్, కృష్ణ గౌడ్, తరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ట్రస్టు ఆధ్వర్యంలో నమో అమృతపానం ప్రారంభం

**షాద్‌నగర్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త) :** బీజేపీ సంస్థాపన దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ నియోకవర్గ వ్యాప్తంగా పాలమూరు ట్రస్టు ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నమో అమృత పానం అంబలి కేంద్రాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులోభాగంగా గురువారం షాద్‌నగర్ పట్టణంలోని సాయిబాలాజీ టౌన్ షిప్ కాలనీలో ఏర్పాటు చేసిన మొదటి నమో అమృత పానం అంబలి కేంద్రాన్ని బీపీపీ అసెంబీ కన్వీనర్ డాక్టర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్‌కుమార్‌ను ట్రస్టు ఛైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి దంపతులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... బీజేపీ సంస్థాపన దినోత్సవం సందర్భంగా ప్రారంభమైన నమో అమృత పానం అంబలి పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. మొదటి రోజు నియోజకవర్గంలోని అన్ని మండలాలల్లో 60 స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి నిత్యం 50రోజుల పాటు అంబలిని ఆయా స్టాళ్ల ద్వార ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవర్భావ దినోత్సం

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో గురువారం భారతీయ జనతాపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసంఘ్-బిజెపి వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్‌ముఖర్జీ, దీన్‌దయాల్‌ఉపాధ్యాయ్, భారతమాత చిత్రపటాలకు పూలమాల వేసి పూజలు చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ బిజెపి అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా గత 42 సంవత్సరాలుగా దేశంలో బిజెపి చేపట్టిన దేశసంరక్షణ, దేశాభివృద్ధి, ప్రజాసంక్షేమ కార్యక్రమాలను వివరించారు. బిజెపి పరిపాలనతో దేశం ప్రపంచదేశాలతో అన్ని రంగాల్లో పోటీపడుతూ ముందుకువెళ్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు, రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల అంజనేయులు, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సాల్వే రఘు, నాయకులు శ్రీరాములు, మోహన్‌రావు, సిద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో ప్రజలను భాగస్వాములను చేయాలి : కలెక్టర్ అమోయ్‌కుమార్



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి,అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, పలువురు అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6, ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో జిల్లా ప్రజలను భాగస్వాములను చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. గురువారం నగరం నుంచి వివిధ జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని 125అడుగుల భారీ విగ్రహ ఆవిష్కరణ వైభవోపేతంగ జరుగుతుందని, అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, గొర్రెల పంపిణీ కార్యక్రమాలపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సూచించారు. ఈ సందర్భంగ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ అధికారులకు గొర్రెల పంపిణీ, అంబేద్కర్ జయంతి కార్యక్రమాలపై పలు సూచనలు చేయటం జరిగిందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 300మంది అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 6బస్సులతో ప్రజలను తరలించాలని, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ మండల కేంద్రం నుంచి బస్సులు నడపాలన్నారు. దీనిలో పాల్గొనే ప్రజల వివరాలను ఈ నెల 10వ తేదీ నాటికి సేకరించాలని, ప్రతి మండల పరిధిలో వెళ్లి బస్సులో అవసరమైన స్నాక్స్, వాటర్ బాటిల్, బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండల కేంద్రంలో ఉదయం 6గంటల వరకు బస్సు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, ఇద్దరు డ్రైవర్లు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, డిఆర్ఓ లింగ్యానాయక్, జడ్పీసిఇఓ దేవసహాయం, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శేఖర్, ఆర్డీఓలు రవి, మల్లయ్య, డిఆర్‌డిఓ పద్మజారాణి, డిపిఓ రమణమూర్తి, జిల్లా ఎస్సీవెల్ఫేర్ అధికారి వినోద్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతకాళ్ల మీద నిలబడినప్పుడే సమాజంలో గౌరవం :మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, ఏప్రిల్ 6. ప్రభాతవార్త :** సొంత కాళ్లపై నిలబడ్డప్పుడే సమాజం గౌరవిస్తుందని అందుకు విద్యార్థి దశ నుంచే కృషి చేయాలని మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని కండ్లకోయ పరిధిలో గల సీఎంఆర్ ఐటీ, ఫార్మసీ కళాశాలలో సింటిలేషన్స్2023 పేరుతో 18వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ మన్సూద్ హుస్సేన్‌తో పాటు మంత్రి మల్లారెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి సమాజంలో మనిషి అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే కృషి, పట్టుదల అత్యంత అవసరమని, అందుకు లక్ష్యం నిర్ణయించుకుంటే చాలని, తానే అందుకు నిదర్శనమని అన్నారు. తనని ఆదర్శంగా తీసుకుని నేటి సమాజానికి ముఖ్యమైన సాంకేతికతను పునికి పుచ్చుకుని ముందుకు సాగితే జీవితం బంగారు బాటగా మారుతుందని అన్నారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సబ్జెక్టులో ప్రావీణ్యం సంపాదించి ఎలా ముందుకు సాగాలో వివరించారు. ఈ సందర్భంగా నృత్యాలు, గేయాలతో అలరించారు. అదే విదంగా మీటర్ సినిమా హీరో అబ్బువరం కిరణ్, హీరోయిన్ ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జంగారెడ్డి, ప్రిన్సిపల్ సత్యనారాయణ, రామారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ కమిషనరేట్‌లో ప్రశాంతంగా హనుమాన్ జయంతి

### -పిఎస్ఐపిసి నుండి పర్యవేక్షించిన కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**చేవెళ్ల, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** సైబరాబాద్ కమిషరేట్ పరిధిలో హనుమాన్ జయంతి ప్రశాంతంగా ముగిసిందని సైబరాబాద్ కమీనర్ స్టీఫెన్ రవీంద్ర అన్నారు. హనుమాన్ జయంతి విజయోత్సవ ర్యాలీలు ఏలాంటి అవా:ంచనీయ సంఘటలను జరుగకుండా ప్రశాంత వాతవరణంలో జరుపుకున్నారని సైబరాబాద్ కమీనర్ స్టీఫేన్ రవీంద్ర అన్నారు. గురువారం హనుమాన్ జయంతి యాత్రలను,ర్యాలీను అధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి బందోబస్తు, భద్రతాఏర్పాట్లను సైబరాబాద్ కమీనర్ స్టీఫేన్ రవీంద్ర పర్యవేక్షించారు. ఈ సందర్బంగా సైబరాబాద్ కమీనర్ స్టీఫేన్ రవీంద్ర మాట్లాడుతూ సైబరాబాద్ పరిధిలోని 184 విజయోత్సవ ర్యాలీలు, పోలీసుల పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిశాయన్నారు. హైదరాబాద్ నగరంలో అత్యంత కీలమైన సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ అపరేషన్స్ సెంటర్ ద్వారా ప్రతిక్షణం పోలీసులు, అప్రమత్తంగా ఉంటూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్నారన్నారు.పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ అపరేషన్స్ సెంటర్‌లో పదివేల సీసీ కెమెరాలు కమ్యూనిటీ సీసీ కెమోరాలను అనుసంధానంగా పనిచేస్తున్నాయన్నారు. అన్ని విభాగాలను ఒకే చోట ఉండి ప్రతి అంశాన్ని చిత్రికరిస్తూ చేస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడం నేరాలను కట్టడి చేయడం ట్రాఫిక్ నియంత్రణ తదితర వాటిపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తామన్నారు.సైబరాబాద్ పోలీసులు ముందస్తుగా తీసుకున్న భద్రత చర్యల్లో భారంగా సోషల్ మిడియాపై నిఘూ ఉంచామని, ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావివ్వకుండా ర్యాలీలు ప్రశాంతంగా కొనసాగాయన్నారు. కార్యక్రమంలో ఏడిసిపి రవికుమార్, పిఎస్ఐపిసి ఏసిపి రవీందర్, సిఐ జూపల్లి రమేష్, కంట్రోల్ రూం సిఐ పులి యాదగిరి సిబ్బంది పాల్గొన్నారు.



సైబరాబాద్ కమీషనరేట్‌లో హనుమాన్ జయంతి యాత్రలను పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ అపరేషన్స్ సెంటర్‌లో పర్యవేక్షించిన సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

### యుత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డిని వెంటనే విడుదల చేయాలి

#### -చేవెళ్ళ మండల యుత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ డిమాండ్

**చేవెళ్ల ఏప్రిల్ 6,ప్రభాతవార్త** యుత్ కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు శివసేనారెడ్డిని వెంటనే విడుదల చేయాలని చేవెళ్ళ మండల యుత్ కాంగ్రెస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.పదవ తరగతి పేపర్ లీక్ కావడంతో యుత్ కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షుడు శివసేనా రెడ్డిని అరెస్ట్ చేసి జైలుకు పంపినందుకు నిరసనగా చేవెళ్ల మండల కేంద్రంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను గద్దం చేశారు.చేవెళ్ల జాతీయ రహదారిపై బైఠాయించి నిరసనన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ళ మండల యుత్ కాంగ్రెస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ పేపర్‌లీక్ కావడం ప్రభుత్వ పనీతీరుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వంకు చేత కాక ప్రతిపక్షాలపై కెసులు నమోదు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు బెగరి శ్రీనివాస్, అసేంబ్లీ ప్రధాన కార్యదర్శి సుశాంత్, ఉపాధ్యక్షుడు తిరుపతి, మండల కార్యదర్శి దామోదర్, మండల ఉపాధ్యక్షుడు జైన్‌రామరెడ్డి, యాదగిరి, ప్రవీన్ పాల్గోన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-IV ADDL.METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DISTRICT,UPPAL, AT: L.B. NAGAR.
O.S.NO. 227 OF 2023

Between:-
1.Sri.Tatavarthi Prasada Rao, S/o.Late Venkat Rao, Aged about :75 Years, Occ:Retrd.Employee,
2. Sri.Tatavarthi Vasudeva Sai Sekhar, S/o. T.Prasada Rao, Aged about: 30 Years, Occ: Pvt.Service,
(Both are R/o.H.No.23-35/4,R.K.Nagar, Malkajgiri District. Hyderabad-500047
. ... Plaintiffs
AND
1. The Tahsildar,Malkajgiri Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned ...Defendants
To,
All Concerned,
NOTICE
Whereas the above named plaintiffs filed the case for Declaration of Legal Heirs of deceased Smt...Tatavarthi@Behara Seshagiri, W/o.Sri.Tatavarthi Prasada Rao, In respect of suit schedule property against the respondents and the said case is posted to 27.4.2023 for your appearance at 10.30 A.M. before the said court in person or through advocate on the date and time mentioned above, otherwise the matter will be heard on your absence and decided exparte.
SCHEDULE OF PROPERTY
All that part and parcel of Plot No.22 in Block "A" of Srinivasam , admeasuring 200 Sq.yards or 167.28 sq.mtrs. in Sy.No.179 (part) situated at Ghatkesar Village & Mandal , Grampanchayat erstwhile Ranga Reddy District presently Medchal-Malkajgiri District and bounded by: North: Plot No.23. South: Plot No.21. East: 33'Wide Road,West: Plot No.09.
(By Order of the Court)
Sd/- MALLADI.SRINIVAS, Advocate, Hyderabad
Ph:9848555935.

## జనసేవకుని దీవించిన జనం

-భారీ మోటారు సైకిల్ ర్యాలీని నిర్వహించిన అభిమానులు



నందిగామ పాత జాతీయ రహదారిపై భారీ మోటర్ సైకిల్ ర్యాలీ దృశ్యం

**నందిగామ ఏప్రిల్6,ప్రభాతవార్త :** సంచలనాత్మక రాజకీయాలను తెరలేపడంలో ఆపర చాణుక్యునిలా వెలుగొందుతున్న ఉమ్మడి రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లా మాజీ జడ్పీవైస్ చైర్మన్ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డిని గురువారం నవీన్ రెడ్డి యువసేన ,అభిమానులు పూలమాలలు ,శాలువాలు వేసి సన్మానించారు. అంతకు ముందు నవీన్ రెడ్డితో కలిసి అభిమానులు మామిడిపల్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.నవీనన్న నాయకత్వం వర్ధిలాల్లి అంటూ భారీ మోటారు సైకిల్ ర్యాలీని నిర్వహించారు.ఎది ఎమైన గత కొన్నేళ్లుగా రాజకీయాలకు దూరంగా తటస్తంగా ఉన్న నవీన్ రెడ్డిని అభిమానులు ఒక్కసారిగా తెరకెక్కించడంలో అంతుచిక్కడం లేదని జనం బాహటంగా చర్చించుకుంటున్నారు.జనమే తన బలగమని భావించే నవీన్ రెడ్డి తుఫాన్‌లా ఆరంగేట్రం దేనికి సంకేతమో వెచి చూడాల్సిందే

## గడప గడపకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు



**తలకొండపల్లి ఏప్రిల్6,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి గడపగడపకు కరపత్రాల పంపిణీ చేశారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి అంజయ్య గుప్తా అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్‌చార్జీ అజీమ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రవీందర్ యాదవ్, మండల సేవాదళ్ అధ్యక్షుడు దశరథం,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.

## బిఎస్‌పి కార్యాలయ ప్రారంభోత్సవం



సంతకాల సేకరణ చేస్తున్న బీఎస్‌పి నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 06,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురువారం బిఎస్‌పి నూతన కార్యాలయాలన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు లింగం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ పెంపు కోసం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామ స్థాయి నుంచి బిఎస్‌పి పార్టీ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన పెర్కోన్నారు.కార్యక్రమంలో బిఎస్‌పి మండల అధ్యక్షుడు అనంతయ్య,శ్రీనివాస్, మల్లేష్, ప్రశాంత్, సుగుణ, హరికు మార్, యాదయ్య, వెంకటేష్, ఉదయ్‌కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

## కెసిఆర్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బిజెపి ఉద్దేశం

-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే బిజెపి ఉద్దేశమని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్వర్యంలో గురువవారం బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కుట్రలో భాగంగ పదవ తరగతి పేపర్ లీకేజి చేసి అమాయక విద్యార్థుల జీవితాలతో బిజెపి చలగాటం ఆడుకోవడం ఎంటని ప్రశ్నించారు.పథకం ప్రకారమే బండి సంజయ్ లీకులు చేసి వాట్సాప్ గ్రూపులల్లో పెట్టారని ఆరోపించారు.పదోతరగతతి పేపర్ లీకులకు పాల్పడిన బండి సంజయ్‌ను వెంటనే ఎంపి పదవి నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి(బంటి),జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సత్తు వెంకటమణారెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి,కైన్సిలర్లు సుల్తాన్,బర్ల మంగ,నల్లబోలు మమత,యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జెర్కోని రాజు తదితరులున్నారు.

## బిజెపిపై బీఆర్ఎస్ నేతల ఆగ్రహం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**
టెన్త్ పేపర్ లీకేజీ కేసులో ఏ1గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఉండి విద్యార్థుల భవిష్యత్‌తో ఆటలాడుతూ బీజేపీ నాయకులు నిరసన కార్యక్రమాలు చేయడం ఏంటని శంకర్‌పల్లి మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వాసుదేవ్‌కన్నా తెలిపారు. ఈసందర్భంగా బీజేపీపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, తగిన బుద్ధి చెబుతారన్నారు. మున్సిపల్ కమిటీ, అనుబంధ కమిటీ అధ్యక్షులు, వార్డు కమిటీ అధ్యక్షులు ఉన్నారు.

## అతివేగం ప్రాణలు తీసింది

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.రేవల్లి మండలం,వనపర్తి జిల్లాకు చెందిన కోమ్మిడి శివకుమార్(19) శేరిగూడలోని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాలలో బి టెక్ మెదటి సంవత్సరం చదువుతున్నాడు.హైదరాబాద్ సుండి ఇబ్రహీంపట్నం వేపు బైక్‌పై వస్తుండగా మంగల్‌పల్లి గేట్ వద్ద అతివేగంతో అదుపుతప్పి డివైడర్‌ను డీ కోట్టారు.దీంతో శివకుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు.బైక్‌పై వెనకాల ఉన్న బోద జశ్వాంత్ రెడ్డికి గాయాలు అయ్యాయి.వెంటనే చికిత్స నిమిత్తం అసుపత్రికి తరలించారు.మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ అసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసునమోదు చేసుకోని దార్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారయ్య తెలిపారు.



నర్కుడ గ్రామంలో బిజెపి జెండా ఎగురవేస్తున్న నాయకులు



. పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



పల్లెపల్లెకు ఓబిసి..ఇంటింటికి బిజెపి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర నాయకుడు, మాజి ఎంపి బూర నర్సయ్యగౌడ్



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

# బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

**శంషాబాద్ మండలంలో**

**శంషాబాద్ ఏప్రిల్6,ప్రభాతవార్త :** బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గ నర్కుడ గ్రామంలో బూత్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో**

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 6,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగ నిర్వహించారు. మండలంలోని గాలిగూడ, పెద్ద ఎల్కిచర్ల, వీరన్నపేట, ఎల్కగూడ, జిల్లెడు, ఎదిర, కాస్లాబాద్, తూంపల్లి, లచ్చంపేట తదితర గ్రామాల్లో బిజెపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోనెరు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో బిజెపి పార్టీ ఆవిర్బవ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకుడు, మాజి ఎంపి బూర నర్సయ్యగౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,పార్టీ జెండారు ఆవిష్కరించారు.అనంతరం ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్త కొల్లోజు సద్గుణ చారి,సీనియర్ నాయకులు కొంగర వెంకట్ రెడ్డి మాతృ మూర్తి కులుంబాలను పరామర్శించారు.అదేవిదంగా పల్లెపల్లెకు ఓబిసి..ఇంటింటికి బిజెపి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి,రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి,దయానంద్ గౌడ్, మారగోని శ్రీశైలం,దన్నె భాషయ్య,జిల్లా నాయకులు ఆరుట్ల ఉపసర్పంచ్ పాండాల జంగయ్య,మండల అధ్యక్షులు గోవర్ధనా చారి,ఉపాధ్యక్షులు చివిరాల పాండు,నూకం రాజు తదితరులున్నారు.

**కొత్తూర్‌లో మండలంలో**

**కొత్తూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తూర్ పురపాలక కేంద్రంలోని బీజేపీ కార్యాలయం ఎదుట బీజేపీ పార్టీ పురపాలక శాఖ అధ్యక్షుడు ఎర్రవల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగురవేశారు. ఈకార్యక్రమానికి హాజరైన మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రాంత బీజేపీ పార్టీ కోకన్వీనర్ అమ్డాపురం నర్సింహగౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, ఓటర్లకు, నాయకులకు, ప్రజలకు ఈసందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ కొత్తూర్ పురపాలక ప్రాంత ఉపాధ్యక్షులు బొడ్డు జగన్‌గౌడ్, బీజేపీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గణేష్ తుప్పర బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు శ్రీశైలంగౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి పిట్టెల శేఖర్, మున్సిపాలిటీ కార్యదర్శి ఏనుగు రాఘవేందర్‌రెడ్డి, మున్సిపాలిటీ కార్యదర్శి మల్లేష్, ఎస్సీమోర్చా అధ్యక్షులు నాగని సురేందర్, ప్రవీణ్, ఆదిత్య, నవీన్, రాజేందర్, శ్రీశైలం, అప్ప, సందీప్ తదితరులు ఉన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు వర్రీ తులసీరాంవిజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ తెలిపారు. బుధవారం షాబాద్ మండలంలోని మన్మర్రి, మాచన్‌పల్లి తదితర గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... .దేశం కోసం, ధర్మం కోసం, నమ్మిన సిద్ధాంతాల కోసం స్వతంత్ర భారతవని అభివృద్ధి కోసం పనిచేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కిరణ్, నాయకులు రవీందర్‌రెడ్డి, రాము, మాణెయ్య, మహేందర్, రవీందర్‌గౌడ్, సురేష్, శ్రీశైలం, మహేష్ ఉన్నారు.

**శంకర్‌పల్లి పట్టణంలో**

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి పట్టణంలో గురువారం భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం బీజేపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు బిర్లా సురేష్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పార్టీ జెండాలను నాయకులు ఎగరవేశారు. బిర్ల సురేష్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వం అని జోస్యం చెప్పారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్‌కుమార్, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ కె.ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బోరంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, లచ్చగారి చెన్నారెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నరసింహ్మారెడ్డి, అనిశెట్టి సురేష్, జయరాంరెడ్డి, నరేష్‌కుమార్, బీజేవైఎం నాయకులు లోకేష్, కేశవ్, శ్రీనివాస్, మురళి, ఆశోక్‌గౌడ్, జగదీష్, గొల్లపల్లి మల్లేష్, వికాస్, మాణిక్యం, శ్రీనివాస్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.

**శంకర్‌పల్లి మండలంలో :** శంకర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం 43వ భారతీయ జనతా పార్టీ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలను ఎగురవేయడం జరిగిందని మండల బీజేపీ అధ్యక్షులు బసగళ్ల రాములుగౌడ్ తెలిపారు. మండలంలోని రావులపలి ,, టంగుటూర్, ఎల్వర్తి, లక్ష్మారెడ్డిగూడ, జన్వాడ, అలంఖాన్ గూడ తదితర గ్రామాల్లో పార్టీ జెండాలను ఎగురవేశామని తెలి పారు. ఈకార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు ప్రభాక ర్‌రెడ్డి, కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ రాజేందం 'సింగ్, రామకృష్ణారెడ్డి, నాయకులు రాంచంద్ర, మండల పార్టీ ఉపాధ్యక్షులు శశిరెడ్డి, సంజీవరెడ్డి, నర్సింహ్మారెడ్డి, వివిధ గ్రామాల భూత అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు, అభి మానులు తదితరులు ఉన్నారు.

**షాద్‌నగర్‌లో**

**షాద్‌నగర్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ నాయకుల అరెస్టులతో బీజేపీ పోరాటాలను ఆపలేరని, ఎన్ని నిర్బాందాలు విధించిన రాష్ట్ర ప్రజల కోసం ప్రతి బీజేపీ కార్యకర్త పోరాటం చేస్తునే ఉంటారని బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ ఆవిర్బావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణంలోని 9వ వార్డులో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కోరించి సహచర నాయకులకు స్వీట్లు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ నాయకులతో, కార్యకర్తలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ విజయ్‌కుమార్, అందె బాబయ్య, పాతపల్లి కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, మురళీ, మనోహార్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మోహన్ సింగ్, ఋషికేష్, గంగాధర్ పాల్గొన్నారు.

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, ఏప్రిల్06, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. మండల, పట్టణ పార్టీ విభాగాలతోపాటు బూత్ కమిటీల ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జెండాలను ఎగురవేసి వందనం సమర్పించారు. ప్రధాన రహదారి సమీపంలోని పార్టీ దిమ్మెవద్ద జరిగిన వేడుకలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లిదుర్గయ్యలు, గోరటి నర్సింహ్మా, చెక్కాల లక్ష్మణ్, శ్రీకాంత్‌సింగ్, తల్లోజు విజయ్‌కృష్ణ, అరుకలి కృష్ణయ్య, ముక్కెర వెంకటేష్, రమేష్‌గౌడ్, రవిరాథోడ్, బండిమీది మహేష్, చెక్కాల సాయి, దుడ్డు కృష్ణయాదవ్, మేడిశెట్టి శ్రీధర్, కండెసాయి, కెకెశ్రీను, నందు, బావండ్ల శంకర్, 7వ వార్డులోని 187వ బూత్ కమిటీ అధ్యక్షుడు బిట్టి రాములు ఆధ్వర్యంలో జరిగిన పార్టీ ఆవిర్భావ వేడుకలకు స్థానిక కౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ ముఖ్య అతిథిగా హాజరైనారు. కార్యక్రమంలో దేరంగుల శేఖర్, లింగంపల్లి రఘురాములు, నాగిళ్ళ వెంకటయ్య, సంపంగి శ్రీను, తల్లోజు మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

**మొయినాబాద్ మండలంలో**

**మొయినాబాద్, ఏప్రిల్ 06, ప్రభాతవార్త :** బిజెపి మండల కార్యాదర్శి గుమ్మాల సీతారాం రెడ్డి అధ్యక్షతన మండలంలోని సురంగల్ గ్రామంలో బిజెపి పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యాక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, కార్యాకర్తలు, పాల్గోన్నారు,

**యాచారం మండలంలో**

**యాచారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వా ్యప్తంగా అన్ని గ్రామాల్లో వేడుకలు నిర్వహించి పార్టీ జెండాలను ఆవిష్కరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి శ్రీధర్‌గౌడ్, మల్కీజ్‌గూడ ఉపసర్పంచ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లపు నరేష్, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, బీజేవైఎం ఎస్సీ మోర్చా నాయకులు బన్నే శివ మోదీ, మస్కురి శశిధర్, బిజెపి సీనియర్ నాయకులు నారిమళ్ల సంతోష్, జెనమోని రమేష్, మారోజు నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



శంషాబాద్‌లో నిర్వహించిన హన్‌మాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



గట్టుఇప్పలవల్లిలో హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



హనుమాన్ శోభాయాత్ర దృశ్యం

**శంషాబాద్ మండలంలో**

**శంషాబాద్ ఏప్రిల్6,ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్భంగా శంషాబాద్ పట్టణంలో పెద్ద ఎత్తున హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు.శంషాబాద్ పట్టణంలోని శివ హనుమాన్ తుల్జా భవాని దేవాలయం నుండి ప్రారంభమైన శోభాయాత్ర వివిధ ప్రాంతాల మీదుగా సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు కొనసాగింది.పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు జైశ్రీరామ్,జై బోలో హనుమాన్ ,రామ లక్ష్మణ్ జానకి జై బోలో హనుమాన్‌కి అంటూ నినాదాలు చేశారు. విహెచ్‌పి నాయకుడు బాబు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన శోభాయాత్రలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ కొలన్ సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,బిజెపి నాయకులు బుక్క వేణుగోపాల్,మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,పిసిసి ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గణేష్ గుప్తా,మేకల వెంకటేష్ ముదిరాజ్,బీఎన్ మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.శోభాయాత్ర అనంతరం సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వద్ద భక్తులకు భోజనం ఏర్పాటు చేశారు.శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శంషాబాద్ ఏసిపి భాస్కర్ గౌడ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబసు ఏర్పాటు చేశారు.

**కడ్తాల్ మండలంలో**

**కడ్తాల్,ఏప్రిల్ 06 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం గోవిందాయపల్లి తండాలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తి పాటవాలతో కన్నుల పండువగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి పాల్గొని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు దైవమార్గాన్ని అనుసరించాలన్నారు. అనంతరం యువకులతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ స్పోర్ట్స్ అండ్ యూత్ ఇంచార్జి అభినవ్‌రెడ్డి, యాదగిరి, రఘు, గ్రామ యువకులు, మల్లేష్, రతన్,బిక్షపతి,దినేష్, సురేష్ పాల్గొన్నారు.

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి ఏప్రిల్6,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పలువురు నాయకులు పాల్గొన్నారు.మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి ఓబిసి కమిషన్ మాజీ అధ్యక్షుడు ఆచారి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరైనారు.ఈ సందర్భంగా గ్రామంలోని వీధుల గుండా హనుమాన్ శోభయాత్ర ఊరేగింపు నిర్వహించారు. ఈ ఒసదర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామస్థులు అందరూ ఐక్యమత్యంతో ఉండి హనుమాన్ శోభాయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు.అనంతరం ముఖ్యఅతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ మండల వర్కింగ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,గ్రామస్థులు కృష్ణయ్య,మచ్చేందర్ ,లక్ష్మయ్య,కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** రామలక్ష్మణ జానకి జైబోలో హనుమాన్‌కి అంటూ షాబాద్ మండలం మార్మోగింది. గురువారం శ్రీపవనసుత హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండలంలో ఆయా గ్రామాల్లో హనుమాన్ ఆలయంలో గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మారావుగూడలో యజ్ఞయాగాలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ విగ్రహంతో గ్రామాల్లో శోభయాత్ర నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసీలు, నాయకులు పాల్గొన్నారు.

**షాద్‌నగర్ మండలంలో**

**షాద్‌నగర్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త) :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని హానుమాన్ దేవాయలంలో సర్పంచి లక్ష్మీరమేష్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను గ్రామస్థులంతా కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో భక్తులు ఆటపాటలతో, భక్తి గీతాలతో భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు జగన్మోహన్‌రెడ్డి, శంకర్, లక్ష్మయ్య, మల్లేష్, ప్రసాద్, రవీందర్, ఎల్‌ఐసీ నర్సింలు, కుమార్, కృష్ణ, శివ, చందు, లింగం తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు మండలంలో**

**కొందుర్గు, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త) :** హనుమాన్ జయంతి వేడుకలను మండల ప్రజలు భక్తి శ్రద్ధాలతో ఘనంగా జరుపుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా కొందుర్గు, రామచంద్రాపూర్ గ్రామాలల్లో హనుమాన్ దేవాయలల్లో ఆర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, యువకులు పాల్గొని శోభయాత్రలో నృత్యాలు చేశారు. భక్తులు పాటలు పాడారు. కొంత మంది కొలటాలు ఆడారు. చిన్నారుల కోలాటలు గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గ్రామస్థులు కోలాటల బృందాలను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ, హిందు వాహిని, భజరంగ్‌దల్, ఆర్.ఎస్.ఎస్ నాయకులు ఇసారి సత్యనారాయణ, శంకర్, కోమరబండ శ్రీశైలం, గణేష్, కుమ్మరి నరేష్, సాయిరాం గౌడ్, మోద్దు మధు తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు పట్టణంలో**

**ఆమనగల్లు, ఏప్రిల్06, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలో గురువారం హనుమాన్ జయంతిని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రత్యేక పూజలు, భజనలు, ఊరేగింపుతో హనుమాన్ నామస్మరణ మారుమ్రోగింది. ఆమనగల్లు హిందూ దళం ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో పలువురు ప్రముఖులు, యువతీ యువకులు, పిల్లలు, పెద్దలు పెద్దసంఖ్యలో హాజరైనారు. జయంతి ఉత్సవం సందర్భంగా పట్టణంలోని అంగడి బజార్ హనుమాన్ దేవాలయం వద్ద ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమాలతో సందడి చేశారు. సాయంత్రం అంగడి బజార్ హనుమాన్ దేవాలయం నుండి మాడ్గుల రోడ్డు పోలీస్‌స్టేషన్, రాజీవ్ చౌరస్తా, వెంకటేశ్వర థియేటర్, పోస్టాఫీసు మీదుగా జాతీయ రహదారిపై శోభాయాత్రను నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో హనుమంతుడి విగ్రహం ఏర్పాటు చేసుకుని డిజే సౌండ్స్‌తో బాణాసంచాలు కాల్చుకుంటూ ఊరేగింపు నిర్వహించగా యువకులు, పిల్లలు నృత్యాలు చేసుకుంటూ శోభాయాత్రలో సందడి నెలకొల్పారు. సాయంత్రం 5గంటల నుండి రాత్రి వరకు ఊరేగింపు కొనసాగింది. కాగా అంతకు ముందు మధ్యాహ్నం దేవాలయం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్, చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య. తల్లోజు వెంకటయ్య, హిందూ దళం ప్రతినిధులు శ్రీకాంత్‌సింగ్, హిందూ శ్రీశైలం, టిల్లు యాదవ్, జెజ్జాయిల ఆనంద్, ఎర్రవోలు మహేశ్‌తోపాటు ఎర్రవోలు రాజు, కండె సుమన్, కండె భాస్కర్, బికుమాండ్ల సుధాకర్, కండెసాయి, సామల వెంకటేష్‌గుప్త, మేడిశెట్టి శ్రీధర్, సుందూరి చంద్రశేఖర్, తల్లోజు విజయ్‌కృష్ణ, దుడ్డు కృష్ణయాదవ్, చెన్నకేశవులు, విక్రమ్‌రెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలో హనుమాన్ శోభయాత్ర హనుమాన్ దేవాలయం నుండి ప్రశాంతంగా ప్రారంభమైంది. చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు ఖయ్యుం,ప్రదీప్‌కుమాలు పోలీసు భద్రతను కట్టుదిట్టం చేసి, ఏలాంటి అవాంచనీయ సఘటలను జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. (చేవెళ్ల - ప్రభాతవార్త)



అయ్యవారిపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న గ్రామస్థులు.



ఆమనగల్లు ప్రధాన రహదారి గుండా భారీ ఊరేగింపు నిర్వహిస్తున్న హిందూదళం

**యాచారం మండలంలో**

**యాచారం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** వీర హనుమాన్ విజయోత్సవ ర్యాలీని నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆంజనేయస్వామి చిత్రపటంతో ర్యాలీతో ఊరేగింపుగా నినాదాలు చేస్తూ ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి శ్రీధర్‌గౌడ్, మల్కీజ్‌గూడ ఉపసర్పంచ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పల్లపు నరేష్, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, బీజేవైఎం ఎస్సీ మోర్చా నాయకులు బన్నే శివ మోదీ, మస్కురి శశిధర్, బిజెపి సీనియర్ నాయకులు నారిమళ్ల సంతోష్, జెనమోని రమేష్, మారోజు నర్సింహాచారి పాల్గొన్నారు.

## అన్నదానం మహాగొప్పది

**కీసర,ఏప్రిల్6, ప్రభాతవార్తః**
అన్ని దానాల్లో కెల్ల అన్నదానం మహా గొప్పదని దమ్మాయిగూడ మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ పాండాల అనురాధ యాదగిరిగౌడ్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలో హనుమాన్ జయంతి సందర్భంగా 12వ వార్డులోని శ్రీ మణికంఠ పూజా స్టోర్ వారి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ సంపనబోలు స్వప్న హరిగౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాగడాల ప్రదర్శన విజయవంతం చేద్దాం : ఎం.డి ఇబ్రహీం

**షాద్‌నగర్, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి టి-సేవ్ కార్యక్రమాన్ని చేపట్టారని, అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని వైఎస్సార్ టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ సర్కారు నియంత పాలన కొనసాగిస్తుందని, విద్యార్థులు నిరుద్యోగులు రోడ్డున పడే పరిస్థితి తీసుకొచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్తు కోసం టి-సేవ్ కార్యక్రమాన్ని చేపట్టి అధికార బీఆర్ఎస్ పార్టీని నిలదీయడానికి కార్యాచరణను సిద్ధం చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగా ప్రతిపక్ష పార్టీలన్నిటిని కలుపుకొని నిరుద్యోగులకు, విద్యార్థులకు న్యాయం చేయాలని ఆమె ఆకాంక్షిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా నేడు సాయంత్రం 7 గంటలకు జిల్లా వ్యాప్తం అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో వైఎస్సార్ టీపీ పార్టీ తరుపున కాగడాల ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో నిరుద్యోగులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి మరో ఉద్యోమానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐహెచ్ఆర్సీ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా కార్తీక్‌రెడ్డి నియామకం

**కొత్తూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**
ఐహెచ్ఆర్సీ సమావేశంలో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌గా కొత్తూర్‌కు పట్టణానికి చెందిన మోర కార్తీక్‌రెడ్డి నియమితులయ్యారు. షాద్‌నగర్ పట్టణంలోని కన్వెన్షన్‌లో జరిగిన ఈకార్యక్రమంలో కార్తీక్‌రెడ్డిని ఐహెచ్ఆర్సీ సభ్యులు పూలమాలలు, శాలువలతో సత్కారించారు. ఈసందర్భంగా మోర కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ.... మానవహక్కుల పరిరక్షణకు, ప్రజాసమస్యల పరిష్కారం కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఐహెచ్ఆర్సీ చాపట్టర్ ప్రెసిడెంట్ షేక్‌గౌస్, ఐహెచ్ఆర్సీ చాపట్టర్ ప్రెసిడెంట్ అన్వర్ అలీ, తెలంగాణ లీగల్ అడ్వైసర్, సీనియర్ న్యాయవాది రాందాస్, విజయేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌గౌడ్, కొప్పుల సురేందర్, డాక్టర్ సురేందర్, షాద్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.



నూతన ప్రెసిడెంట్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ధారుర్‌లో సర్వసభ సమావేశం



**ధారుర్ ఏప్రిల్06,ప్రభాతవార్త :**
ఎంపిడివో కార్యాలయం సమావేశం మందిరంలో ఎంపిపి విజయలక్ష్మీ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అభివృద్ధి పనులపై చర్చించారు.సమావేశంలో వివిధ సమస్యలను సర్పంచ్‌లు,ఎంపిటిసిలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు సంబంధించి డబ్బులు త్వరగా రాని కారణంగా కూలీలు సక్రమంగా పనులకు రావడం లేదని అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు.పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీళ్ల రావడం లేదని,అదే విధంగా పలు చోట్ల పైప్‌లైన్ వేయలేదని సర్పంచ్‌లు,అధికారుల దృష్టికి తీసుకోచ్చారు. గ్రామాల్లో విద్యుత్ స్తంబాలు,మరియు లోవోల్టెజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సర్పంచ్‌లు,ఎంపిటిసిలు కోరారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ..పూర్తి అయిన పనులను వివరాలు తెలిపారు.పెండింగ్‌లో ఉన్న పనులను వీలైనంతవరకు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.సందర్బంగా ఎంపిపి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ... సంక్షేమ పథకాలు అర్హులైన వారందరిని అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు.అలాగే అధికారులు అయినంత తొందరగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి,ఎంపిడివో చంద్రశేఖర్,వైస్ ఎంపిపి విజయ్,ఎంపిటిసి సర్పంచ్‌లు,అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి పేదలకు భరోసా : ఎమ్మెల్యే



లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**షాబాద్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :**
ఆడపిల్లల పెళ్లి చేసేందుకు తల్లిదండ్రులు పడే కష్టాన్ని కళ్లారా చూసిన సీఎం కేసీఆర్ నిరుపేదలకు కళ్యాణలక్ష్మితో భరోసా ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 89మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, 12మందికి షాదీముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ 17 చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేయడంతో, బంగారు తెలంగాణగా మార్చడంలో సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించాడన్నారు. నిరుపేదల అభ్యున్నతికి అనేక అభివృద్ది సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలు, ఆసరా పెన్షన్లు ఇస్తు నిరుపేదలకు అండగా నిలిచాడన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ది పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ జడల లక్ష్మిరాజేందర్‌గౌడ్, ఏఎంసీ చైర్మెన్ నర్సింగ్‌రావు, తహసీల్దార్ సైదులు గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ మధు, ఎంపీడీవో అనురాధ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ భవాని మాత జాతర



**బషీరాబాద్,ఏప్రిల్ 06,ప్రభాతవార్త:** మండల పరిధిలోని దామర్చెడ్ గ్రామంలోని శ్రీ భవాని మాత ఆలయంలో జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి.బషీరాబాద్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు రాము నాయక్,పిఎసిఎస్ డైరక్టర్ జి.నర్సిరెడ్డి గురువారం నాడు భవాని మాతకు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వీరితో పాటు ఎస్‌యంసి చైర్మన్ నాడేపల్లి వెంకటప్ప,శ్రీనివాస్ స్వామి,మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం
## -ఎమ్మెల్యే ఆనంద్

**వికారాబాద్, ఏప్రిల్ 06 ప్రభాతవార్త;**
ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం అని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు గురువారం నాడు మీతోనే నేను కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణ పరిధిలోని 3వ వార్డు మరియు 15వ వార్డులో ఉదయం 06:30 నుండి 10:30,వరకు పర్యటించారు.రైల్వే వంతెన పై విద్యుత్ దీపాలు వెంటనే అమర్చాలని సంబంధిత శాఖ వారిని ఆదేశించారు.3,15వ వార్డులలో కొన్ని ప్రదేశాల్లో థర్డ్‌వైర్ ఏర్పాటు చేయాలని,అవసరమైన చోట నుతన స్థంబాలు ఏర్పాటు చేయాలని,కాలనీలల్లో ఇళ్లపై వేలాడుతున్న విద్యుత్ తీగలు సరి చేయాలని, విద్యుత్తు అధికారులకు అదేశించారు. రోడ్డు మధ్యలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ మరో ప్రదేశానికి మార్చాలని విద్యుత్ సమస్యల ు పరిష్కారం చేయాలని విద్యుత్ అధికారులు ఆదేశించారు. విద్యుత్ తీగలకు తాకుతున్నటు వంటి చెట్టు కొమ్మలు నరికి వేయాలని అధికారులకు సూచించారు.కాలనీలల్లో త్రాగునీటి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తూ...నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.వార్డులలో అండర్ డ్రైనేజ్ మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు,



వికారాబాద్ 3వ వార్డులో మీతోనే నేను కర్యాక్రమంలో భాగంగా పర్యటిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,

# వైభవంగా హనుమాన్ జయంతి



చౌడాపూర్ మండలంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు



పల్లకి సేవలో వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్,

**చౌడాపూర్ మండలంలో**

**చౌడాపూర్ ఏప్రిల్6,ప్రభాతవార్త :** హనుమాన్ జయంతి సందర్బంగా గురువారం మండల కేంద్రంలో చౌడాపూర్ ,మందిపాల్,వీరాపూర్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎతున యువకులు పాల్గొని,కాషాయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు.మండల పరిధిలోని వివిధ గ్రామాలలో హనుమాన్ జన్మోత్సవ వేడుకలలో భాగంగా ఆంజనేయ స్వామి దేవాలయాల్లో విశిష్ట పూజలు చేసి,బైక్ ర్యాలీలు,శోభాయాత్ర నిర్వహించారు.మండల కేంద్రంలో 200పైగా బైకులతో 20కిలోమీటర్ల మేర బైక్ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,పెద్ద ఎత్తున యువకులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**హనుమాన్ శోభయాత్రలో పాల్గొన్న మనోహర్ రెడ్డి**

మండల పరిధిలోని మరికల్ గ్రామంలో గురువారం హనుమాన్ జయంతి సందర్బంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి పాల్గొని హనుమాన్ శోభాయాత్రను ప్రారంబించారు. ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలిగి ,దైవభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాండురంగయ్య,జడ్పిటిసి రాందాస్,మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,నర్సింలు, మొగులయ్య, వెంకటయ్య, యాదయ్య,చెన్నయ్య,ఉదయ్,సురేష్,సత్యకుమార్,గ్రామ నాయకులు,యువకులు,పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలో వివిధ గ్రామాలలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఆయా గ్రామాలలోని దేవాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీ ఆంజనేయస్వామికి అభిషేకం, పల్లకీసేవా, పూజ కార్యాక్రమాలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్బంగా ఆయా గ్రామాలలోని దేవాలయాలలో బుదవారం రాత్రంతా తెల్లవార్లు భజన కార్యక్రమాలు నిర్వహించి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**బషీరాబాద్ మండలంలో**

**బషీరాబాద్,ఏప్రిల్ 06,ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్,ఎక్మాయి,కంసాన్ పల్లి (బి),నీళ్లపల్లి, అల్లాపూర్ గ్రామాలలో ఆంజనేయస్వామి జన్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆయా గ్రామాలలోని హనుమాన్ దేవాలయాల్లో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సమయంలో హనుమాన్ శోభాయాత్రను నిర్వహించినట్లు ఆయా గ్రామాల యువకులు తెలిపారు.మైల్వార్ యువకులు వినోద్,శాంతు స్వామి,సూర్యప్రకాశ్,మల్లేష్ యాదవ్,సురేష్,కురుమ మల్లేష్,దినేష్, మధు.కంసాన్ పల్లి (బి) గ్రామానికి చెందిన యువకులు మహేందర్ రెడ్డి,రవి, శాంతు,భిమప్ప,మల్లేష్,ప్రభాకర్,శివకుమార్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

**వికారాబాద్‌లో**

**వికారాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** జగత్ రక్షకుడైన శ్రీ ఆంజనేయ స్వామి వారి దీవెనలతో ప్రజలందరు క్షేమంగా ఉండాలని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం నాడు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ వారి సతీమణి డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ హనుమాన్ జయంతి సందర్భం గా అనంతగిరి బండబావి శ్రీ ఆంజనేయ స్వామి వారి పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, రామయ్య గూడలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు,

**వృద్ధాశ్రమంలో వృద్దులకు దుప్పట్లు పంపిణీ**

హనుమాన్ జయంతి సందర్బంగా గురువారం నాడు వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడి సమీపంలో గల, మహిమ మినిస్ట్రీస్ వృద్ధాశ్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి దంపతుల తనయుడు మెతుకు వైభవ్ ఆనంద్ జన్మదినం సందర్భంగా,వృద్దులకు వారికి దుప్పట్లు పంపిణీ చేసి, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా సబితా ఆనంద్ ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ మాట్లాడుతూ. పేదలకు వృద్దులకు సేవా చేయడం చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

**దోమ మండలంలో**

**దోమ.ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** మండల పరిదిలోని ఆయా గ్రామాలలో ఉన్న హనుమాన్ దేవాలయాల్లో గురవారం నాడు హనుమాన్ జయంతి సందర్బంగా ఆంజనేయ విగ్రహాలకు చందూరం,పూలతో అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు.బ్రహ్మన్‌పల్లి పంచాయతీ మోత్కులకుంటతాండ వీరాంజనేయస్వామి దేవాలయములో పాత్లావత్ వాలీబాయిఅంజల్ నాయక్ ఆద్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం,ఆంజనేయ జయంతి,మల్లేపల్లితాండాలో హనుమాన్ జయంతి జరుపగా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి హజరై పూజ కార్యక్రమంలో పాల్గోని 5000 వేలు గుడికి విరాళం అందించారు. దోమ,బోంపల్లి, ఉట్‌పల్లి, మోత్కూర్, బాస్పల్లి,కిష్టాపూర్,మైలారం,లింగన్‌పల్లి,పాలేపల్లి,అయినాపూర్,దాదాపూర్ గ్రామాలలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగాజరిపారు.దోమలో బస్టాండు దగ్గర ఉన్న వీరాంజనేయస్వామి దేవాలయములో ప్రత్యేక పూజలు జరిపి సాయంత్రం బ్యాండు మేళాలతో ఉరేగించి వీదులగుండా హనుమాన్ శోబాయాత్ర జరిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, మండల రైతుసంఘం అద్యక్షులు లక్ష్మయ్య,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బంగ్ల యాదయ్యగౌడ్,ఎంపిటిసి బంగ్లఅనిత యాదయ్యగౌడ్,రాఘవేందర్‌రెడ్డి,దిర్సంపల్లి లక్ష్మినారాయణగౌడ్, బంగ్ల వెంకటయ్య,బాస్పల్లి కావటి శ్రీనివాస్,ఎంపిటిసి ఆంజనేయులు,దోమ పాఠశాల చైర్మెన్ గౌస్,మొగులయ్య, శివకుమార్‌గౌడ్,వెంకటయ్య,తాండా ప్రజలు పాల్గోన్నారు.



పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామంలోని హనుమాన్ మందిరంలో పూజలు చేస్తున్న సర్పంచ్ శ్యాం,ఉప సర్పంచ్ రాంచెందర్ యాదవ్ తదితరులు



హనుమాన్ జయంతి వేడుకల్లో డిసిసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి

**పూడూరు మండలంలో**

**పూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు దైవచింతనకు కొంత సమయాన్ని కేటాయించాలని సర్పంచ్ మొగ్రి శ్యాం కుమార్ ఉప సర్పంచ్ భేరి రాంచెందర్ యాదవ్‌లు పేర్కొన్నారు.గురువారం హనుమాన్ జయంతీ సందర్బంగా పూడూరు మండలం పరిధిలోని మిట్టకంకల్ గ్రామ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అభయాంజనేయ స్వామివారి దయ అందరిపై ఉండేలా చూడాలని కోరుకున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పాములేటి యాదవ్,హరిబాబు యాదవ్,విజయ్, ఎల్లయ్య,లక్ష్మణ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సనాతన ధర్మాన్ని కాపాడేది బిజెపినే

**పెద్దేముల్ మండలంలో**

**పెద్దేముల్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** భారతదేశ సనాతన ధర్మాన్ని కాపాడేది బిజేపేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సందీప్‌కుమార్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో బిజేపి పార్టీ 43వ ఆవీర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సందీప్‌కుమార్ మాట్లాడుతూ దేశం తర్వాతనే పార్టీ అనేది బిజేపి సిద్ధాంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రదీప్, బిజేవైఎం జిల్లా కార్యదర్శి రమేష్ సాగర్, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ యాదయ్య గౌడ్, మండల ఓబిసి అధ్యక్షుడు మహేష్ కుమార్, మహ్మద్, వెంకటేష్, రాము సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**దోమ మండలంలో**

**దోమ.ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ 43 ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా గురువారం నాడుదోమ మండల పరిదిలోని దొంగయెన్కెపల్లి గ్రామంలో బిజెపి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్బంగా మండల బిజెపి అద్యక్షులు శేరి రాంరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశానికి వన్నే తెచ్చిన మహనీయుడు ప్రదానమంత్రి నరేంద్రమోడి అని కొనియాడారు.కార్యక్రమంలో బిజెపినాయకులు ఆంజనేయులు, నర్సిములు,నాగేంద్ర,యాదవరెడ్డి,మాదవరెడ్డి, మల్‌రెడ్డి,అశోక్,శేఖర్‌రెడ్డి,పులిందర్‌రెడ్డి,ఆంజనేయులు పాల్గోన్నారు.

**చౌడాపూర్ మండలంలో :**

**చౌడాపూర్ ఏప్రిల్6,ప్రభాతవార్త :** బిజెపి ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా గురువారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరాస్తలో మండల అధ్యక్షుడు బందయ్య జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు వెంకటేష్,సీనియర్ నాయకుడు జనార్ధన్ ,యువమోర్చా మండల అధ్యక్షుడు శరత్,యువ నాయకులు నరేష్,శ్రీను, భీమయ్య,రమేష్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

**పూడూరు మండలంలో**

**పూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ బలోపేతానికి ప్రతిఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆపార్టీ రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు మారుతీకిరణ్ బూనేటి పిలుపు నిచ్చారు.భారతీయ జనతాపార్టీ 43వ ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా గురువారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి గేట్,చెన్‌గోముల్ గ్రామాలలో కార్యకర్తలతో కలిసి పార్టీ చెండాను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేవిధంగా కృషి చేయాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయ ఢంకా మ్రోగించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అద్యక్షుడు జాజుల అనీల్ ముదిరాజ్,బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజు,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మనోహర్‌గౌడ్,మండల పార్టీ నాయకులు రాఘవేందర్‌గౌడ్,శేఖర్,రాజు,శివశంకర్,రాఘవేందర్,శ్రీను,అనీల్‌కుమార్,శ్రీనివాస్,నర్సింలు,గోవర్ధన్,రమేష్,ఆయా గ్రామాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలం అంగడి చిట్టంపల్లి గేట్ వద్ద బిజెపి పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు మారుతీ కిరణ్ బూనేటి,మండల పార్టీ అద్యక్షుడు అనీల్ తదితరులు



మాట్లాడుతున్న సందీప్‌కుమార్



చౌడపూర్‌లో బిజెపి జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

# పారిశుధ్యం పై దృష్టి సారించండి

**మర్పల్లి ఎప్రెల్ 6 ప్రభాతవార్త :**
గురువారం నాడు మర్పల్లి మండల సర్వ సభ్యసమావేశం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ బట్టు లలిత రమేష్ అధ్యక్షతన జరిగింది మర్పల్లి మండల కేంద్రంలో పారిశుధ్యం పనులు అద్వానంగా మారాయని ఎంపిటీసి సంగీత సభాదృష్టికి తేగా జెడ్పిటిసి మదుకర్ మాట్లాడుతు ఎన్నిసార్లు చెప్పిన పలితం లేకుండా పోతుందని ప్రజా ప్రతినిధులమే బృందాలుగా ఏర్పడి గ్రామంలో పారిశుధ్యం పనులు చేద్దామని అన్నారు అంగన్వాడి కేంద్రాలు అధ్వానంగా మారాయని పలువురు సభ్యులు ఆరోపించారు అగన్వాడి కేంద్రాలను పరిశీలించాలని అగన్వాడీ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిదులను తప్పకుండా పిలువాలని ఎంపీపీ లలిత అన్నారు వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించి నివేదికలు ప్రభుత్వానికి పంపడం జరిగిందని త్వరలో నష్ట పరిహారం అందుతుందని వ్యవసాయశాఖ ఎఒ తెలిపారు .మిషన్ భగీరథ లికేజిలను అలాగె విద్యుత్ లూజ్ తీగలను సరిచేయాలని పలువురు సభ్యులు కోరారు మేకలు గొర్రెలు పెంపకానికి 50శాతం సబ్సిడిపై యూనిట్లు ఉన్నాయని వంద నుడి 500వందల వరకు మేకలు గొర్రెలకు, 25వేల నుండి కోటి రూపాయల వరకు యూనిట్ ఏర్పాటు చేసుకోవచ్చని పశు వైద్యశాల డాక్టర్ తెలిపారు పశువుల నీటి తొట్లు ఎర్పాటు కట్టుకుంటే ఉపాది హామినుండి నిదులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఎంపీడీవో కార్యాలయాని సంబంధించిన దుకాణసముదాయ కిరాయి డబ్బులుఎటు పోతున్నాయని సంవత్సరాలు గడసిన కిరాయ డబ్బుల వివరాలు లేవని మండల ఉపాధ్యక్షులు మొహన్‌రెడ్డి ఆరోపించారు కొందరు అధికారులు స్వలాబాలకు వడుకున్నారని ఆరోపించారు. సంవత్సరాలు గడసిన కొందరు కిరాయిలు చెల్లించడం లేదని అధికారులు అడుగడం లేదని తను చేసిన కాంట్రాక్టు బిల్లు రాలేదని ఒక వ్యక్తి దుకాణానికి తాళం వేసుకొని సంవత్సరాలు గడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు కొందరు అద్దె చెల్లించారని కొందరు ఇవ్వలేదని వారికి నోటీసులు ఇవ్వడం జరిగిందని అధికారులు తెలిపారు. 1500వందల కిరాయికి తీసుకొని కొందరు 5000వేల కిరాయకు ఇతరులకు ఇస్తున్నారని జడ్పిటీసి మదుకర్ అన్నారు దుకాణాల కిరాయి పెంచడమా తిరిగి టెండర్ వేయడమా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. పలుశాఖల అంశాలపై చర్చించారు.ఈసమావేశంలో వివిధ శాఖల అధికారులు ఎంపిటీసి సభ్యులు సర్పంచ్‌లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ లలిత

## మెపా మండల అధ్యక్ష,కార్యదర్శుల నియామకం

**దోమ.ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా దోమ మండలం ముదిరాజ్ ఎంప్లాయిస్ ఆండ్ ప్రొఫేషనల్ అసోసియెషన్ తెలంగాణరాష్ట్రం సంఘంనకు గురువారం నాడు అధ్యక్ష,కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎంపిక జరిగినట్లు నూతన అధ్యక్షులు,ఉట్‌పల్లి గ్రామానికి చెందిన కావలి సత్యానారాయణ, కార్యదర్శి రాకొండ గ్రామానికి చెందిన చాపల బద్రి తెలిపారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు బోట్లపల్లి సంజీవ్‌కుమార్ ముదిరాజ్,రాష్ట్ర కమిటి ద్వారా నియామక పత్రాలు తీసుకున్నట్లు తెలిపారు. మండలంలో రాజకీయాలకు అతీతంగాపనిచేసి ముదిరాజ్‌ల రిజర్వేషన్ సాదన కోసం,ముదిరాజ్‌ల అబివృద్ది కోసం పని చేస్తామని అన్నారు. నియామక కార్యక్రమంలో వెంకటయ్య,విజయకుమార్,కావలి శ్రీశైలం,మొగులయ్య, గిరిమొని గోపాల్,కిష్టయ్య, వీరప్ప,హన్మంతు,చంద్రశేఖర్,సుబాష్,పాల్గోన్నారు.

## పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

**బొంరాస్‌పేట్,ఏప్రిల్6,ప్రభాతవార్త :** దుద్యాల్ మండల పరిధిలోని పోలేపల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పౌర్ణమిని పురస్కరించుకోని దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం,పూజలు,హోమం(దేవి హవనం)గురువారం నాడు నిర్వహించడం జరిగిందని ఆలయ మేనేజర్ రాజేందర్‌రెడ్డి తెలిపారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలుఅందించడం జరిగిందన్నారు.పౌర్ణమి సందర్బంగా ప్రతి నెల నిర్వహించే హోమంలో పాల్గోనేందుకు భక్తులు తమ పేర్లనుముందుగానే ఆలయంలో నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పుర్ర పెంటయ్య యాదవ్,రాములు,నర్సిములు,శేఖర్,పూజారి మహేష్ కుమార్,ఆలయ సిబ్బంది వెంకటయ్య,నర్సిములు తదితరులు పాల్గోన్నారు.

## సర్వ పాపాల హరణం...గిరి ప్రదక్షిణం



సమావేశంలో పాల్గొన్న ఆద్యాత్మిక వక్త భాస్కరయోగి,కరణం ప్రహ్లాద్‌రావు.

**కుల్కచర్ల ఏప్రిల్ 06 ప్రభాతవార్త :**
గిరి ప్రదక్షిణ చేయడం వల్ల భక్తి భావంతో పాటు సర్వ పాపాలు తొలుగుతాయని .ఆద్యాత్మిక వక్త భాస్కరయోగి అన్నారు.గురువారం పౌర్ణమి శుభదినం సందర్బంగా వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని బండవెల్కిచర్ల గ్రామంలో వెలిసిన శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయ గిరి ప్రదక్షిణ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ..గిరి ప్రదక్షిణ అనేది ఆద్యాత్మిక కార్యక్రమమే కాకుండా యాంత్రిక జీవన గమనంలో మనిషి నడకను మరిచి సమయాభావాన్ని అదిగమించాలనే ఆతృతలో శరీరానికి అలసట లేక రోగాల బారిన పడుతున్నారని నెలకు ఒకసారి గిరి ప్రదక్షిణ వల్ల శరీరానికి ఉపశమనం కలుగతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు,సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి,యువ పారిశ్రామికవేత్త బొలుసని శ్రీధర్‌రెడ్డి,బిజేపి,మండల పార్టి అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్,బిఆర్ఎస్ మండల పార్టి అధ్యక్షుడు శేరి రాంరెడ్డి,హిందూ ఉత్సవ సమితి సభ్యులు గుండుమల్ల బుచ్చిలింగం,రాజేశ్వర్,చంద్రకాంత్, నరసింహరెడ్డి, ఇప్పపల్లి శంకర్,పగిడాల నర్సిములు,ఆలయ కమిటి సభ్యులు,వివిద గ్రామాలకు చెందిన హిందూ భందువులు,భక్తులు,మహిళలు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత : ఎస్ఐ శంకర్

**బొంరాస్‌పేట్,ఏప్రిల్6,ప్రభాతవార్త :**
అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న ఎస్ఐ శంకర్.ఎస్ఐ తెలిపినవివరాల ప్రకారం కేతవత్ రాజు తండ్రి చందర్ అనే వ్యక్తి బొంరాస్‌పేట్ మండల పరిధిలోని మహంతీపూర్ గ్రామం నుండి కోత్తూర్‌కు ట్రాక్టర్ ద్వార బుధవారం రాత్రి 9గంటల సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పుడు పోలీస్‌లు పట్టుకున్నట్లు అయన తెలిపారు.ట్రాక్టర్‌ను అక్కడి నుండి పోలీస్ స్టేషన్‌కు తరలించి యాజమానిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శంకర్ తెలిపారు.అనూమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని అయన వారిని హెచ్చరించారు.

## బీటీ రణదివే సేవలు మరవలేనివి



కొడంగల్‌లో బీటీ రణదివే వర్ధంతిలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

**కొడంగల్ రూరల్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :** కార్మిక ఉద్యమ నాయకుడు బీటీ రణదివే సేవలు మరవలేనివని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, అధ్యక్షుడు కే.శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన వర్ధంతి సందర్బంగా కొడంగల్ బీటీ రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత కార్మిక ఉద్యమంలో కార్మికుల పక్షాన పోరాటం చేసిన మహనీయుడు బీటీ రణదివే అని వారు కొనియాడారు. కార్యక్రమంలో చిన్నయ్య, హనుమంతు, నర్సిములు, కాశీం, గోపాల్ పాల్గొన్నారు.

## శ్రీశాంతికేతన్‌లో వార్షికోత్సవ వేడుకలు

**నందిగామ ఏప్రిల్6,ప్రభాతవార్త :** నందిగా మండలం చెగూరులో గల శ్రీశాంతికేతన్ పాఠశాలలో 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మామిళ్లపల్లి సంతోష విఠల్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు...విద్యార్థులు క్రమశిక్షణతో చదవి ఉన్నతులుగా ఎదగాలని ఆశీర్వదించారు.వార్షికోత్సవం సందర్బంగా పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతికి కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ శ్రీపాల్ రెడ్డి,ప్రిన్సిపాల్ అంజయ్య యాదవ్,విద్యావేత్త బాలమురళీకృష్ణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లీదండ్రులు,పాల్గొన్నారు.



పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల దృశ్యం

## హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
## -మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్

బొంరాస్‌పేట్,ఏప్రిల్6,ప్రభాతవార్త : కాంగ్రేస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం నాడు మహంతీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న "హాత్ సే హాత్ జోడో" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రేస్‌పార్టీ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్ అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రతి కాంగ్రేస్‌పార్టీ కార్యకర్తలు అందరు తప్పకుండా పాల్గోని విజయవంతం చేయాలని అన్నారు.

## రాగి అంబలి, మజ్జిగను పంపిణీ చేసిన రొంపల్లి సంతోష్

**తాండూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:**
వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు, లయన్స్‌క్లబ్ కార్యదర్శి రొంపల్లి సంతోష్‌కుమార్ తన సేవాదృక్పదాన్ని చాటుతున్నారు. గురువారం తాండూరు పట్టణంలో లయన్స్‌క్లబ్ తాండూరు, సాధూరాం కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ సతీష్‌బాబు ఆసుపత్రిలో ఉచిత కంటి చికిత్స కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటి చికిత్సకు వచ్చిన వృద్దులకు తదితరులకు వారు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో లయన్స్‌క్లబ్ కార్యదర్శి రొంపల్లి సంతోష్‌కుమార్ రాగి అంబలి, మజ్జిగను పంపిణీ చేశారు. వేసవి కాలం ముగిసే వరకు ప్రతి వారం కంటి చికిత్సకు వచ్చే వారికి రాగి అంబలి, మజ్జిగను అందించడం జరుగుతుందని సంతోష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జహీర్ అహ్మద్, సీనియర్ సభ్యులు సల్లా దామోదర్, ఓం ప్రకాష్‌సోమాని, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు. మరోవైపు కంటి చికిత్సకు వచ్చిన వారిలో 40 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 17మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ తరలించడం జరిగిందని తెలిపారు.